క్లుప్తంగా

పాడి పశువుల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



పశువైద్య శిబిరంలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఆమదాలవలస రూరల్: పాడి పశువుల పెంపకంతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని ఆమదాలవలస ప్రభుత్వ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గంగునాయుడు అన్నారు. మండలంలోని జొన్నవలస గ్రామ పంచాయతీలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులు, లేగ దూడలకు పశువైద్య నిపుణులు బి.ప్రకాష్‌కుమార్ టీకాలు వేశారు. రైతులకు మందులు పంపిణీ చేశారు. పశువుల పెంపకం వల్ల రైతులకు మేలు జరుగుతుందని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించారు. పశు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, సమయానికి టీకాలు వేయించాలని సూచించారు. సర్పంచ్ గొంటి కృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, పశువైద్యాధికారి హేమలత పాల్గొన్నారు.

వైద్యంలో నిర్లక్ష్యంపై విచారణ



బాధితుని కుటుంబ సభ్యుల సమక్షంలో విచారణ చేస్తున్న వైద్యాధికారులు

పొందూరు: పాము కాటు బాధితుడికి సకాలంలో వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చూపించారనే ఆరోపణపై పొందూరు ఆస్పత్రిలో విచారణ నిర్వ హించారు. గత నెల 16వ తేదీన జి.సిగడాం మండలంలోని చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన కొల్లి నారాయణరావు(56)కు పాము కాటు వేసింది. బాధితుడిని పొందూరు సామాజిక ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆస్పత్రిలో గంట పాటు సాధారణ వైద్యం అందించారు. పాముకాటు విషం విరుగుడు కు వైద్యం ఇవ్వకపోవడంతో శ్రీకాకుళం ఆస్పత్రికి తరలిస్తుండగా ఆయన మృతి చెందారు. దీంతో మృతుని బంధువులు శ్రీకాకుళంలోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై డీసీహెచ్ఎస్ భాస్కరరావు ప్రాథమిక విచారణ జరిపారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం నరసన్నపేటకు చెందిన సామాజిక ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీనుబాబు ఇక్కడి ఆస్పత్రిలో శాఖాపరమైన విచారణ నిర్వహించారు.

సర్వే బృందాలకు సహకరించాలి

కొత్తూరు: జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకంలో భాగంగా గ్రామాల్లో నిర్వహించే ఇళ్ల సర్వే బృందాలకు ఇంటి యజమానులు సహకరించాలని స్థానిక ఈఓపీఆర్డీ కృష్ణారావు కోరారు. మండలంలోని కల్లెమ్మ, కలిగాం, కారిగూడ పంచాయతీల్లో అవగాహన ర్యాలీలను ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. భూములు రీ సర్వే మాదిరిగా గ్రామాల్లో డ్రోన్‌ల ద్వారా ఇళ్లను గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వే బృందాలకు అవసరమైన ఆధారాలు చూపించాలన్నారు. గ్రామ కంఠాల పూర్తి వివరాల నమోదు చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్‌లు లోతుగెడ్డ భగస్‌నాయుడు, సనపల కోటేశ్వరరావు, వ్యవసాయ జిల్లా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

సంతకాలు లేకుండా వేతనాలు ఇవ్వొద్దు



మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

సారవకోట: మస్టర్లలో వేలిముద్రాలు, సంతకాలు లేకుండా వేతనదారులకు వేతనాలు చెల్లించవద్దని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో 2022 – 23లో ఉపాధి పథకం ద్వారా జరిగిన రూ.16,03,46,158 సంబంధించిన పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. 403 పనులు చేయగా.. వేతన రూపంలో రూ.13,38,84,802, మెటీరియల్ రూపంలో రూ.2,64,61,356 కేటాయించారు. కిన్నెరవాడ పంచాయతీలో మేట్ సంతకాలు లేకుండా వేతనం చెల్లించినట్లు, రామకృష్ణాపురంలో వేతనదారుల సంతకాలు, వేలిముద్రలు లేకుండా వేతనాలు చెల్లించినట్లు గుర్తించారు. ఉపాధి పథకం ద్వారా పనులు చేసిన చోట నేమ్ బోర్డులు ఏర్పాటు చేయలేదని, మొక్కలు నాటినట్లు చూపించారని కానీ.. మొక్కలు లేవని గుర్తించారు. దీనిపై సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి డబ్బులు రికవరీ చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఉపాధి జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు, ఏపీడీలు పి.రాధ, మురళీకృష్ణ, ఎంపీడీఓ రాంబాబు, ఎస్టీఎం గౌరీ శంకర్, ఎస్ఆర్పీ వెంకరమణ పాల్గొన్నారు.



పాతపట్నం: పాతపట్నంలో మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పోలాకి: దండులక్ష్మీపురంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య

● ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



కొత్తూరు: పారాపురంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నరసన్నపేట: గోపాలపెంటలో రోగితో మాట్లాడుతున్న వైద్యురాలు

గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. పలు పంచాయతీల్లో శనివారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: మర్రిపాడు-కెలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: గోపాలపెంటలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



పొందూరు: రాపాకలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పొందూరు: ప్రజాప్రయోజనాలకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రాపాక పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాల కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడ ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, కిల్లి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ వండాన వెంకటరావు, వండాన సూరపునాయుడు, సర్పంచ్ కొంచాడ వనజ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం..

పాతపట్నం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించే ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని సీది, పాసీగంగుపేట, చంద్రయ్యపేట గ్రామాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించారు. ఇప్పటివరకు ఆయా కుటుంబ సభ్యులు సంక్షేమ పథకాల ద్వారా పొందిన ఆర్థిక ప్రయోజనాల గురించి తెలియజేశారు. రాజకీయాలతో పనిలేకుండా సంక్షేమ పథకాలను అందించే ఘనత జగన్‌కే దక్కిందన్నారు. నవరత్నాల పథకాల అమలుతోపాటు ఎన్నో పనులు చేస్తున్నారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లోనూ సీఎం జగన్‌కు, వైఎస్సార్‌సీపీకి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అడ్డదారుల్లో అధికారం పొందేందుకు గ్రామాలకు వస్తున్న టీడీపీ నాయకులను నమ్మవద్దన్నారు. సచివాలయ మండల కన్వీనర్ ఎనుగుతల సూర్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ తాతయ్య, గేదెల సూర్యం, వెంటటరావు, బోని గిరి, ఇప్పిలి ధనుంజరావు, కర్రి లక్ష్మీనారాయణ, ఇప్పిలి నారాయణరావు, లక్ష్మణరావు, ఎం.రామారావు, ఈఓపీఆర్డీ కృష్ణారావు, సెక్రటరీ జ్ఞానేశ్వరి, వీఆర్వో వెంకటరావు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



పాతపట్నం: సీదిలో మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

నీలమణిదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కుటుంబ సభ్యులు

పాతపట్నం: దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారిని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారికి కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓ వాసుదేవరావులు ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే కుమారులు, కుమార్తె ఉన్నారు.

లక్ష్మీదేవిగా అమ్మవారు



నరసన్నపేట: ఉర్లాంలో లక్ష్మీదేవి అలంకరణలో దుర్గాదేవి



పాతపట్నం: లలితా త్రిపురసుందరిగా నీలమణిదుర్గ



సరుబుజ్జిలి: అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆమదాలవలస: సాయి శృతి మందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శనివారం దుర్గాదేవిని రూ.5 లక్షల నోట్లతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

లలితా త్రిపురసుందరిగా నీలమణిదుర్గ

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం లలితా త్రిపురసుందరిగా పూజలు అందుకున్నారు. హోమలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి ఉదయం నుంచి భక్తులు క్యూ కట్టారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈఓ వాసుదేవరావు అన్ని ఏర్పాట్లు చేశారు. పాతపట్నంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సాయి శృతి మందిరంలో..

ఆమదాలవలస: పట్టణంలోని మెట్టక్కివలసలో గల సాయి శృతి మందిరంలో అమ్మవారు మహాలక్ష్మిగా పూజలు అందుకున్నారు. భక్తులు లలితా సహస్ర నామ పారాయణం చేశారు.

భక్తిశ్రద్ధలతో..

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం, రొట్టవలస, పాతపాడు, కొత్తకోట గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు, హోమాల చేశారు. భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


సిమెంట్ కుర్చీల వితరణ



సిమెంట్ కుర్చీలు ఏర్పాటు చేస్తున్న గ్రామస్తులు, యువకులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట గ్రామానికి చెందిన సీపాన బానోజీరావు, పేడాడ శ్రీనివాసరావులు కోనేరు చెరువు గట్టుపై మర్రి చెట్టు వద్ద కూర్చునేందుకు వీలుగా శనివారం సిమెంట్ కుర్చీలు వితరణగా ఇచ్చారు. వీరు ఇద్దరు ఒక్కొక్క కుర్చీ చొప్పున వితరణ చేశారు. మరో రెండు కుర్చీలు వినాయక చవితి చందాలో మిగిలిన డబ్బులతో కొనుగోలు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కుర్చీలు వితరణగా ఇచ్చిన దాతలకు గ్రామ పెద్దలు, యువకులు అభినందనలు తెలిపారు.

ఇంటింటికీ కుళాయి పనులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్‌రామ్

పాతపట్నం: మండలంలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా అన్ని గ్రామాలకు ఇంటింటికీ తాగునీరు అందించాలని జెడ్పీటీసీ సభ్యురాలు లింగా ఉషారాణి, పలువురు ఎంపీటీలు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ దొర సావిత్రమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ పాతపట్నంలో ఇంటింటికీ కుళాయి ప్రాజెక్టు మంజూరైందని, త్వరలో పూర్తి చేస్తామన్నారు. మండలంలోని 48 గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు మంజూరయ్యాయని, ఇందులో భాగంగా పలు గ్రామాలకు ఇంటింటికీ కుళాయిలు అందించామన్నారు. త్వరలో మిగిన గ్రామాలకు కుళాయిలు పూర్తిచేస్తామన్నారు. చంగుడి గ్రామంలో ఇంటింటికీ కుళాయి పనులు మధ్యలో ఉండి పోయాయని, మరో 20 రోజుల్లో పనులు పూర్తిచేస్తామని జేఈ తెలిపారు. హౌసింగ్ ఇన్‌చార్జి జేఈ రమేష్ మాట్లాడుతూ.. పాతపట్నం మండలం హౌసింగ్ మంజూరులో రెండో దశలో ఉందన్నారు. మండలంలో 760 ఇళ్లు, 5 జగనన్న లే అవుట్‌లలో ఉన్న 796 ప్లాట్లలో ఇళ్లు మంజూరయ్యాయన్నారు. పునాదులు నిర్మిస్తే బిల్లులు వెంటనే పెడుతున్నామన్నారు. అర్హులందరికీ కాలనీలు మంజూరు చేయాలని పాతపట్నం ఎంపీటీసీ-2 ఎరకయ్య కోరారు. కొంతమంది మండల అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదన్నారు. మండల సలహాదారుడు ఎం.గణపతి, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఉప తహసీల్దార్ బి.ప్రసాద్, ఐసీడీసీ పీఓ విమలారాణి, ఈఓపీఆర్డీ కృష్ణారావు, ఏపీఎం మణిరత్నం, ఏపీఓ సురేష్, వివిధశాఖాధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఆమదాలవలస: దళిత సామాజికవర్గం అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని, వారి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రూ.23 లక్షల ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధులతో మెట్టక్కివలసలోని గాంధీనగర్‌లో ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ .. దళిత సామాజికవర్గం నిర్ణయాత్మక శక్తిగా ఎదగాల్సిన ఆవశ్యకతను ఈ ప్రభుత్వం గుర్తించిందన్నారు. పార్టీ, ప్రభుత్వానికి దళిత సామాజికవర్గం యావత్తు అండగా నిలుస్తోందన్నారు. గత పాలకులు దళిత వర్గాల అభివృద్ధి గురించి కేవలం మాటలు మాత్రమే చెప్పారని, వారి అభ్యున్నతి కోసం చేసింది ఏమీ లేదన్నారు. మంత్రివర్గ కూర్పు నుంచి అన్నింటిలోనూ సీఎం జగన్.. ఈ వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. దళితులకు విద్య, ఉపాధి, ఇంగ్లిష్ మీడియం చదువులు ఇలా అన్ని రంగాల్లో ఈ ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఈ విధానం తమ పార్టీ సమగ్ర ప్రణాళికలో భాగంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రవి సుధాకర్, పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు బోర చిన్నమనాయుడు, బొడ్డేపల్లి అజంతాకుమారి, దుంపల శ్యామలరావు, దుంపల చిరంజీవి, జె.కె.వెంకుబాబు, సాధు కామేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొడుగు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

చక్రధర్‌బాబు విగ్రహం ఆవిష్కరణ



చక్రధర్‌బాబు విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: జిల్లా పరిషత్ మాజీ సీఈఓ గొండు చక్రధర్‌బాబు విగ్రహాన్ని ఆయన స్వగ్రామం జడూరులో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ శనివారం ఆవిష్కరించారు. చక్రధర్‌బాబు 3వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధారణ వ్యవసాయ నేపథ్యం ఉన్న కుటుంబంలో పుట్టిన చక్రధర్‌బాబు.. జిల్లాలో ఉన్నతస్థాయి అధికారిగా ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి గుర్తింపు తెచ్చారన్నారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టపడేతత్వం కలిగిన వ్యక్తిగా నేటి యువతకు చక్రధర్ ఆదర్శంగా ఉండాలని విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు ధర్మాన రామలింగంనాయుడు, చింతు రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

బోర్డు బంగ్లా స్థలం ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు



బోర్డు బంగ్లా స్థలం వద్ద బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

నరసన్నపేట: స్థానిక బజారు వీధి వద్ద ఉన్న విలువైన బోర్డు బంగ్లా స్థలం ప్రభుత్వానికి చెందినది, దీనిని ఎవరైనా ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని నరసన్నపేట తహసీల్దార్ ఎ.సింహాచలం, ఎంపీడీఓ బి.మధుసూదనరావు హెచ్చరించారు. శనివారం కొందరు వ్యక్తులు జేసీబీతో బ్రిటిష్ కాలం నాటి బోర్డు బంగ్లా గోడలను తొలగించి సదును చేశారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు.. జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా స్థలం వద్దకు వెళ్లి ఆక్రమణలను అడ్డుకున్నారు. స్థలంలో ఉన్న జేసీబీతోపాటు రెండు ట్రాక్టర్లను సీజ్ చేశామని తహసీల్దార్ తెలిపారు. ఈ స్థలం 40 ఏళ్ల క్రితం నుంచి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, దీంట్లో కొంత భాగాన్ని తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఎంపీడీఓ తెలిపారు. విశాఖకు చెందిన డబ్బీరు రామ్మూర్తి కుమారుడు నాగేశ్వరరావు నుంచి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించారని, అసలు డబ్బీరు కుటుంబానికి.. ఈ స్థలానికి ఎటువంటి సంబంధం లేదని ఎంపీడీఓ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా.. కోర్టుకు ఈ స్థలానికి సంబంధించిన పత్రాలు ప్రభుత్వ న్యాయవాదుల ద్వారా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా ఈ స్థలంలో ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 219/1బీ వన్‌లో ఉన్న 38 సెంట్లు ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన బోర్డును ఏర్పాటు చేశారు.

వ్యవసాయ పనులకు ప్రాధాన్యం



బొట్లపేటలో కొబ్బరి తోటలను పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్ మన్నె అశోక్

పొందూరు: మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో చేపట్టాల్సిన పనులను వేగంగా గుర్తించి అంచనాలను తయారుచేయాలని పీఆర్ అండ్ ఆర్డీ జాయింట్ కమిషనర్ డాక్టర్ మన్నె అశోక్ అధికారులకు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం ఎన్ఆర్ఈజీఎస్, వ్యవసాయ, వెటర్నరీ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చిన్న, సన్నకారు రైతులకు మొక్కలను అందజేసి మూడేళ్ల పాటు ఆ మొక్కల నిర్వహణకు అయ్యే వ్యయాన్ని అందజేయనున్నామని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, రహదారులకు ఇరువైపులా, చెరువు గట్లుపైన మొక్కల పెంపకం పనులను వేగంగా చేపట్టాలని సూచించారు. అనంతరం మలకాంలో రహదారుల పక్కన నాటిన మొక్కలను, ఎన్ఆర్ఈజీఎస్ సహాయంతో సాగుచేస్తున్న సెరీకల్చర్ షెడ్లను పరిశీలించారు. తండ్యాం పంచాయతీలోని బొట్లపేట సమీపంలో కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల క్లస్టర్ ఏపీడీ లోకేశ్, ఎంపీడీఓ సీపాన హరిహరరావు, ఏపీఓ శ్రీనివాసరావు, ఏఓ బెండి బాబ్జి, పశువైద్యాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం సందర్శన

బూర్జ: పంచాయతీల అభివృద్ధి సూచికలు త్వరగా నమోదు చేయాలని ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు అన్నారు. మండలంలోని పాలవలస సచివాలయాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాలలో పంచాయతీల అభివృద్ధి సూచికలు త్వరగా తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.